epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఖమ్మం

fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

WWW.VAARTHA.COM

8-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 8, పేజీలు : 8+16 వెల : 6.50

## గడపగడపకూ వెళ్లండి:

బిజెపి ఎంపీలకు ప్రధాని సలహా 5లో

## అదానీకోసం రూల్స్ మార్చేశారు: రాహుల్



చావులోనూ వీడని బంధం



విపత్తులో కన్ను తెరచిన శిశువు

క్షతగాత్రుల తరలింపు

కూలిన ఇళ్ల మధ్యన ఇరుక్కున్న పిల్లలు

# గూడు చెదిరె.. గుండెలు పగిలె!

### టర్కీలో 4 వేలు.. సిరియాలో రెండువేలు దాటిన మృతులు

### ఆస్పత్రుల్లో విలవిల్లాడుతున్న వేలాదిమంది

### బాధితులకు అండగా భారత్ నుంచి సహాయక బృందాలు

### మృతుల సంఖ్య 20 వేలు దాటవచ్చని డబ్ల్యుహెచ్ఒ అంచనా

**అంకారా, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియాదేశాల్లో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య మంగళవారానికి భారీగా పెరిగింది. సోమవారం తెల్లవారుజామున మొదటి ప్రకంపనలు రాగా, ఆ తర్వాత 200కుపైగా సార్లు వరుస ప్రకంపనలు సంభవించడంతో ఆ రెండు దేశాల ప్రజలు ఊపిరి బిగపట్టుకొని జీవిస్తున్నారు. మంగళవారం రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 5 వేలకుపైగా నమోదైంది. గాయపడినవారి సంఖ్య వేలల్లో ఉంది. శిథిలాలను తొలగించేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఒ) పేర్కొంది. 20 వేలమందికిపైగా మరణించి ఉంటారని అంచనా వేసింది. ఒక్క టర్కీలోనే ఇప్పటివరకు 4 వేలకుపైగా మరణించారని ఓ సహాయక సంస్థ తెలిపింది. సిరియాలో మరణాల సంఖ్య 1600 దాటిందని తెలిపింది. టర్కీలో ≫2

# మళ్లీ హైకోర్టుకు..

### ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిబిఐ విచారణపై స్టేకు పిటిషన్

### చీఫ్ జస్టిస్ అనుమతి తీసుకోవాలని సింగిల్ బెంచ్ వెల్లడి..

### సుప్రీం'లో దాఖలైన పిటిషన్‌పై నేడు విచారణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసుకు సం బంధించి సిబిఐ విచారణ జరగకుండా హైకోర్టు నుంచి స్టే పొందేం దుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర సర్కారు ఇదే విషయమై మంగళవారం ఉన్నత న్యాయస్థానాన్ని మరోసారి తలుపులు తట్టింది. దీనిపై ఈ కేసును మొదట విచారించిన సింగి ల్ బెంచ్‌లో సర్కారు పిటిషన్ దాఖలు చేయగా దీనిపై చీఫ్ జస్టిస్ అనుమతి వుంటేనే విచారిస్తామని బెంచ్ చెప్పడంతో పాటు తదుపరి విచారణను బుధవారానికి వాయి దా వేసింది. మరోవైపు ఇదే కేసుపై సర్కారు సుప్రీం కోర్టులోనూ అత్యవసర పిటిషన్ దాఖలు చేయగా దీనిపై బుధవారం విచారిస్తామని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు.
రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలువబడుతున్న ఎంఎల్ఎలకు ఎర కేసును సిబిఐ విచారణ నుంచి తప్పించేందుకు రాష్ట్ర సర్కారు శతవిధాల ప్రయత్నాలు చేయసాగింది. ఈ కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించగా సిట్‌ను రద్దు చేసిన హైకోర్టు సింగిల్ బెంచ్ ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించడం తెలిసిందే. గత డిసెంబర్ 26వ తేదీన హైకోర్టు సింగిల్ బెంచ్ దీనిపై ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సర్కారు డివిజన్ బెంచ్‌కు వెళ్లడం విదితమే. డివిజన్ బెంచ్ సైతం సింగిల్ బెంచ్ తీర్పునే సమర్థిస్తూ సోమవారం నాడు తీర్పు చెప్పడంతో సర్కారుకు షాక్ తగిలింది. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని. ఇందుకోసం సింగిల్ బెంచ్ తీర్పును మూడు వారాల పాటు సస్పెన్స్‌లో వుంచాలని సర్కారు కోరినా ఇందుకు డివిజన్ బెంచ్ అంగీకరించకపోవడం గమనార్హం. దీంతో సర్కారు చివరి ప్రయత్నం గా మంగళవారం నాడు ఓవైపు ఇదే విషయమై హైకోర్టు సింగిల్ బెంచ్‌లో మరోసారి అత్యవసర పిటిషన్ దాఖలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లేందుకుగానూ సిబిఐ విచారణపై స్టే ఇవ్వాలని కోరింది. దీనికి స్పందించిన సింగిల్ బెంచ్ ఈ కేసుకు సంబంధించి చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భుయాన్ అనుమతి పొందాలని, ఆయన అంగీకరిస్తేనే ఈ కేసును పరిశీలిస్తామని తెలిపారు. బుధవారం నాడు సిజె అనుమతి తీసుకుంటామని సర్కారు తరపున వాదించిన అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి సిబిఐ ఇంత వరకు విచారణ ఏమైనా చేబట్టిందా? ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందా? అని సింగిల్ బెంచ్ న్యాయమూర్తి ≫2

# పాత బస్తీకి కొత్తరూపు!



మంగళవారం పాతబస్తి అభివృద్ధిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి కెటిఆర్

### వందల కోట్లతో అభివృద్ధి పనులు

### మెరుగైన తాగునీటి సౌకర్యం

### పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

### ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** పాతనగరం అభివృద్ధిపై పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తొలి రోజు నుంచి పాటుపడుతూ వస్తుందని, ఇప్పటికే హైదరాబాద్ నగరం నాలుగు దిశల విస్తరిస్తూ అద్భుతమైన ప్రగతితో ముందుకు పోతుందన్నారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా నగరాన్ని నలుమూలల అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమని, ఇప్పటి వరకు ఇదే ఆలోచనలతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మహమూద్ అలీ, ఎంఐఎం సభ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి శాంతి కుమారి, పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.
పాతబస్తీ ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలను అధికారులు ఈ సమావేశంలో అందజేశారు. జిహెచ్ఎంసి చేపట్టిన ఎస్ఆర్‌డిపి కార్యక్రమంలో పాతబస్తీ ప్రాంతంలోనూ భారీగా రోడ్ నెట్‌వర్క్ బలోపేతానికి సంబంధించి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో ఇప్పటికే పలు ఫ్లైఓవర్‌లు, రోడ్డు నిర్మాణం పూర్తయిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం కింద దాదాపు వందల కోట్లతో నిధులతో అనేక పనులు కొనసాగుతున్నాయన్నారు. జిహెచ్ఎంసి చేపట్టిన సిఆర్ఎంసి కార్యక్రమం ద్వారా ప్రధాన రోడ్ల నిర్వహణ కూడా ప్రభావవంతంగా ≫2

## జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన తెలంగాణ విద్యార్థులు

ముగ్గురికి 100 ఎన్‌టిఎ స్కోర్

ఏప్రిల్‌లో రెండవ విడత పరీక్షలు

మెయిన్ మొదటి విడతలో 20 మందికి 100 ఎన్‌టిఎ స్కోర్

ఫలితాలను ప్రకటించిన ఎన్‌టిఎ

6లో

## 16 మంది డిఎస్పీల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి7:** రాష్ట్రంలో 16 మంది డిఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి బదిలీ చేసింది. ఈమేరకు రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్‌డిపిఓగా ఉన్న పి.సాదయ్య బెల్లంపల్లి ఏసిపీగా బదిలీ అయ్యారు. సైబరాబాద్ క్రైమ్స్ ఏసీపీగా ఉన్న ఎస్.వి. హరికృష్ణ ఎల్‌బి నగర్ ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయ్యారు. నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా ఉన్న ఎం.కిరణ్‌కుమార్ నిజామాబాద్ టవున్‌లో లా అండ్ ఆర్డర్ ఏసీపీగా బదిలీ అయ్యారు. నిజామాబాద్ లా అండ్ ఆర్డర్ ఏసీపీగా ఉన్న ఎ. వెంకటేశ్వర్లును చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తుర్వులు ఇచ్చారు. రాచకొండ పీడీ సెల్ ఏసీపీ ఆర్.సంజయ్‌కుమార్ సైఫాబాద్ ఏసీపీగా బదిలీ అయ్యారు. సైఫాబాద్ ఏసీపీగా ఉన్న సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డిని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వు లు ఇచ్చారు. హైదరాబాద్ సిసిఎస్ ఏసీపీ సిహెచ్ శ్రీధర్ బంజారాహిల్స్ ఏసీపీగా బదిలీ అయ్యారు. బంజారాహిల్స్ ఏసీపీగా ఉన్న ఎం.సుదర్శన్ జూబ్లీహిల్స్ ఏసీపీగా బదిలీ అయ్యారు.కొంపల్లి సిఐడి డిఎస్‌పిగా ఉన్న పి.సుబ్బయ్య జూబ్లీహిల్స్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏసీపీ పోస్టుకు బదిలీ అయ్యారు. పోస్టింగ్ కోస వేచియున్న డిఎస్‌పి కె.వెంకటరెడ్డికి మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారు. జగిత్యాల డిఎస్‌పి బొజ్జా రామానుజం సత్తుపల్లి ఏసీపీగా బదిలీ అయ్యారు. హైదరాబాద్ ఇంటెలిజెన్స్ డిఎస్‌పిగా ఉన్న కస్తూరి శ్రీనివాస్ అంబర్‌పేట ఏసీపీ (కొత్తగా ఏర్పాటు)గా బదిలీ ≫2

# అప్పుల ఊబిలోకి రాష్ట్రం

### కెసిఆర్ కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

### కాంగ్రెస్ పాలనలోనే సుభిక్షం: పిసిసి చీఫ్ రేవంత్

### రామప్ప ఆలయం నుంచి పాదయాత్ర



ములుగు జిల్లాలో మంగళవారం రైతులతో ముచ్చటిస్తున్న రేవంత్‌రెడ్డి

**ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కెసిఆర్ కుటుంబ పాలనను అంతం చేసి, తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో రెండవ రోజు పాదయాత్ర వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుండి మంగళవారం ప్రారంభించారు. రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి పాదయాత్ర ప్రారంభించారు. కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మల్లు రవి, గండ్ర సత్యనారాయణ, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడి పాలంపేట రామప్ప చెరువు మత్తడి నుండి కేశవాపూర్, నర్సాపూర్, సింగరకుంట పల్లె, పాపయ్య పల్లె, బండారు పల్లి గ్రామాల మీదుగా ములుగు కు చేరుకొని రోడ్ షోలో ఆయన ప్రసగించారు. పాలంపేట నుండి కాలినడకన ఆయన నర్సాపూర్ చేరుకొని అక్కడ భోజన విరామం తీసుకొని తిరిగి పాదయా త్రను ప్రారంభించారు. మండలంలోని కేశవాపూర్ గ్రామ శివా రులోని మిరప తోటలో రైతులు, కూలీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. కూలీలు రేవంత్ రెడ్డికి, సీతక్కకు, మల్లురవికి కూలీలు తెచ్చుకున్న సద్దన్నం ముద్దలు తినిపించారు. ములుగులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మా ర్గమైన కుటుంబ పాలన కొనసాగుతుందని, కేసిఆర్ పాలనను ప్రజలు త్వరలో అంతమొం దిస్తారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి తన స్వప్రయోజనాలకు పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నా రు. గడిచిన ఎనిమిదేళ్లలో లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకా శాలు, రుణమాఫీ, దళితులకు 3 ఎకరాల భూమి, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్, ఎక్కడ పోయాయ ని, ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కేసిఆర్ మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోవడం లేదని, తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేసి మంత్రి పదవులు కట్టబెట్టిన కేసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రేవంత్ రెడ్డి అన్నారు. జనవరి 1 వ తేదీ 2024 న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, బలరాం నాయక్, సీతక్క నేతృత్వంలో ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరుకు జీవో ≫2



## కెసిఆర్ పెన్షన్ పేరుతో రైతులకు మరో వరం?

### జాతీయ స్థాయిలో రైతులను ఆకర్షించే వ్యూహం

### ఎన్నికల ముందు ప్రకటనకు కెసిఆర్ కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7:** బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పార్టీ విస్తరణకు రైతులనే కేంద్రం చేసుకోనున్నారు. రైతులు రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిస్తున్నారు. రైతులకు మరింత దగ్గరయ్యేందుకు 'కెసిఆర్ పెన్షన్' పేరుతో దేశం దృష్టిని మళ్లించే సంచలన స్కీమ్ ప్రకటనకు సర్వం సిద్ధం చేస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకూ ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నారు.ప్రభుత్వంవద్ద ఉన్న రైతుబంధు పథకం లెక్కల ప్రకారం 68లక్షల పైచిలుకు కుటుంబాలకు ఆర్థిక ≫2

## 10 మంది అధికారులకు ఐఏఎస్ హోదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7:** రాష్ట్రానికి చెందిన పదిమంది సీనియర్ అధికారులకు ప్రభుత్వం ఐఏఎస్ హోదా కల్పించింది. వీరిలో జల్ద అరుణశ్రీ.ఎ.నిర్మల కాంతివెస్లీ,కోటా శ్రీవాస్తవ,చెక్కా ప్రియాంక, బదుగు చంద్రశేఖర్,కోరం అశోక్‌రెడ్డి, హరిత,వెంకట నర్సింహారెడ్డి, కాత్యాయని, నవీన్ నికోలస్‌లకు ఐఏఎస్ హోదా దక్కింది. జనవరిలో ఢిల్లీలో రాష్ట్రఅధికారులకు యుపీఎస్పీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇంటర్వ్యూ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వానికి మంగళవారం పంపినట్లు తెలిపింది.ఐదు నాన్ స్టేట్ సివిల్ సర్వీస్ ఖాతాలో, మరో 5స్టేట్ సివిల్ సర్వీసెస్ ఖాతాలో 10 మందికి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఇందులో రెవెన్యూ కోటాలో ఐదుగురికి, నాన్ రెవెన్యూ కోటాలో ఐదుగురికి హోదా దక్కింది.

## మే లో 'సెట్'లు పూర్తి

7లో

ఎంసెట్, ఇసెట్, ఐసెట్‌ల షెడ్యూలు విడుదల చేసిన మంత్రి సబిత

# త్వరలోనే రోడ్లపైకి డబుల్ డెక్కర్ బస్సులు

- బస్సులను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** కొన్ని సంవత్సరాల కిందట మాయమైన డబుల్ డెక్కర్ బస్సులు మళ్లీ హైదరాబాద్ నగరంలో సందడి చేయనున్నాయి. ఈ మేరకు నగరానికి డబుల్ డెక్కర్ బస్సులు చేరుకున్నాయి. మూడు ఎలక్ట్రిక్ డబుల్ బస్సులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మంగళవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసి, ఎంపీ రంజిత్‌రెడ్డి, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల11న ఫార్ములా ఈ-ప్రిక్స్‌లో భాగంగా ఈ బస్సులు ప్రధానంగా ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ప్యారడైజ్, నిజాం కాలేజీ స్ట్రెచ్‌లను కవర్ చేసే రేస్ ట్రాక్ చుట్టూ తిరుగుతాయి. 11వ తేదీ తర్వాత నగరానికి పర్యాటకాన్ని పెంపొందించడానికి బస్సులను హెరిటేజ్ సర్క్యూట్‌లో ఉపయోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. గతంలో హైదరాబాద్‌లో డబుల్ డెక్కర్ బస్సులకు చారిత్రక ప్రాధాన్యత ఉంది. సాంప్రదాయ డబుల్ డెక్కర్ బస్సులను నాటి నిజాం ప్రభుత్వం ప్రారంభించింది. 2003 వరకు నగరంలో తిరిగాయి. ట్విట్టర్‌లో పౌరుడి అభ్యర్థన మేరకు ఆ బస్సుల్లో ప్రయాణించిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న కెటిఆర్.... డబుల్ డెక్కర్ బస్సులను తిరిగి తీసుకురావడానికి గల అవకాశాలను అన్వేషించాలని అధికారులను గతంలో ఆదేశించారు. ఆయనక సూచనల మేరకు హైదరాబాద్ హెచ్ఎండిఏ 6 ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల కోసం ఆర్డర్ ఇచ్చింది. అందులో 3 బస్సులను డెలివరీ చేసి మంగళవారం ప్రారంభించారు. మిగిలిన మూడు బస్సులను కూడా త్వరలో వచ్చే అవకాశం ఉంది. హెచ్ఎండిఏ ఈ బస్సులను 20 వరకు విస్తరించాలని యోచిస్తోంది. ఒక్కో బస్సు ధర రూ.2.16 కోట్లు, బస్సుల్లో డ్రైవర్‌తో పాటు 65 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యం ఉంది.



## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,532 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3916 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,28,185మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,394మంది కోలుకోగా (99.51 శాతం) మంగళవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 27కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 1 పాజిటివ్ కేసు నమోదు అయింది.



## జెఇఇ మెయిన్-2023 సెషన్-1 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

ఆ సంస్థ విద్యార్థులకు నాలుగు 100 పర్సంటైల్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 సెషన్-1 ఫలితాల్లో శ్రీచైతన్య రికార్డ్ సృష్టించింది. తెలుగు రాష్ట్రాల్లో నాలుగు 100 పర్సంటైల్స్ సాధించిన ఒకే ఒక విద్యాసంస్థగా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. వావిలాల చిద్విలాస్ రెడ్డి, దుగ్గినేని వెంకట యుగేష్, గుత్తికొండ అభిరామ్, బిక్కిన అభినవ్ చౌదరి 100 పర్సంటైల్ సాధించి శ్రీచైతన్య సత్తా చాటారు. ఈ సంవత్సరం పేపర్లు కష్టంగా ఉన్నప్పటికీ శ్రీచైతన్య విద్యార్థులు సునాయాసంగా 100 పర్సంటైల్స్ సాధించారని.. సబ్జెక్టు పరంగా 100 పర్సంటైల్స్ సంఖ్య 70కిపైగా ఉండటం చాలా గర్వకారణంగా ఉందని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. ఇంతటి అద్భుత ఫలితాలు శ్రీచైతన్యయే సాధించడానికి తమ ప్రోగ్రామ్‌లు, ఫ్యాకల్టీ, మైక్రోషెడ్యూల్స్, టెస్టింగ్ విధానమే కారణమన్నారు. ఈ ఫలితాల ద్వారా జేఈఈ మెయిన్-2023 ఫైనల్ ఫలితాల్లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 10లోపు 4 ర్యాంకుల సాధనవైపు శ్రీచైతన్య దూసుకెళ్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. విజేతలైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

## 10న చెన్నైకి ఎమ్మెల్సీ కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** ఈ నెల 10న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెన్నైలో పర్యటించనున్నారు. ఓ ప్రఖ్యాత సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమంలో '2024 ఎన్నికలు-ఎవరు విజయం సాధిస్తారు?' అనే అంశంపై జరిగే చర్చా వేదికలో ఆమె పాల్గొంటారు. బిఆర్ఎసన జాతీయ అజెండా, దేశ అభివృద్ధిపై సిఎం కెసిఆర్ ఆలోచనలను... ఈ వేదిక ద్వారా కవిత చాటి చెప్పనున్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన రైతుబంధు, దళితబంధు, రైతు బీమా వంటి పథకాల ప్రాముఖ్యత గురించి ప్రసంగించనున్నారు. సోమవారంనాడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వల్ల సామాజికంగా జరిగే లాభాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై చూపించే సానుకూల ప్రభావం గురించి ఆమె వివరించనున్నారు. అంతేకాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ఎండగట్టనున్నారు. ఈ చర్చా వేదికలో ఎమ్మెల్సీ కవితతో పాటు డిఎంకె ఎంపీ తిరుచి శివ, తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నమలై, బిజెపి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు ఎమ్మెల్యే వాసంతి శ్రీనివాసన్, కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ వల్లభ్ మాట్లాడనున్నారు.

## జెఇఇ మెయిన్-2023(సెషన్-1)లో చరిత్ర సృష్టించిన నారాయణ!

100 పర్సంటైల్ సాధించిన విద్యార్థి విశ్వజిత్

285 ఆపైన సాధించిన ఆ విద్యాసంస్థ విద్యార్థులు ఐదుగురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** జెఈఈ-మెయిన్



2023 జనవరిలో నిర్వహించిన తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. 300 మార్కులకు గాను 285 మార్కులతో నారాయణ విద్యార్థి ఎన్.కె.విశ్వజిత్(అప్లికేషన్ నంబర్: 230310366546) 100 పర్సంటైల్‌తో నారాయణ విజయప్రస్థానాన్ని కొనసాగించగా, యు.హేమంత్‌రెడ్డి(అప్లికేషన్ నంబర్: 230310125263), బి.రుత్విక్ (అప్లికేషన్ నంబర్:230310276153), జాయిల్ టెన్ని(అప్లికేషన్ నంబర్:230310413898), సాయిదుర్గారెడ్డి(అప్లికేషన్ నంబర్: 230 31027 3976) 285 పైన మార్కులు సాధించి రికార్డ్ సృష్టించారు. 17 మంది నారాయణ విద్యార్థులు 99.99 పర్సంటైల్ సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలియజేశారు. ఆలిండియా బాలికల విభాగంలో రామిరెడ్డి మేఘన(అప్లికేషన్ నంబర్: 230310174 215), పి.తేజశ్రీ(అప్లికేషన్ నంబర్:230310130947) ఇద్దరూ విద్యార్థినులు టాప్ 10లో స్థానం దక్కించుకున్నారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 72 మంది 100 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు.

వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్ విద్యార్థులు కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని చెప్పారు.

యావత్ భారతదేశం నుంచి మరి ఏ ఇతర విద్యాసంస్థ ఈ అరుదైన ఘనతను సాధించలేరని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్-లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు.

## కరీంనగర్, వరంగల్‌లో సెంట్రల్ వర్సిటీ శాటిలైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలి

కేంద్ర విద్యామంత్రికి బోయినపల్లి వినోద్‌కుమార్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** రాష్ట్రంలోని విద్యార్థులకు ఉచిత విద్యా అవకాశాలు కల్పించేందుకు కరీంనగర్, వరంగల్ లలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(సెంట్రల్ యూనివర్సిటీ) శాటి లైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల(డిగ్రీ, పీజీ కలిపి) ఇంటిగ్రేటెడ్ కోర్సులు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రికి లేఖ రాశారు. రాష్ట్రంలో రెగ్యులర్ విద్యతో పాటు మహాత్మా జ్యోతిబా ఫూలే, అంబేద్కర్‌ల పేరిట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 1000 గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటున్నారని వినోద్‌కుమార్ తెలిపారు.

## జిఆర్ఇ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో కాపీయింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అమెరికా సహా పలు విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కచ్చితంగా పాస్ అవాల్సిన జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో కాపీయింగ్‌కు పాల్పడుతూ ప్రతిభలేని విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకుంటూ ప్రతిభావంతులకు అన్యాయం చేస్తున్న నలుగురు సైబర్ నేరగాళ్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ నలుగురు నిందితులు ఉన్నత విద్యావంతులు కావడం గమనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కొన్ని మొబైల్ ఫోన్లతో పాటు ఇ కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు.

**సిసిఎస్‌కు చిక్కిన నలుగురు ఉన్నత విద్యావంతులు**

నగరానికి చెం దిన ఏడుగురు ఉన్నత విద్యావంతులు కొన్ని నెలల క్రితం ఒక ముఠాగా ఏర్పడి అమెరికా సహా పలు విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కచ్చితంగా పా స్ అవాల్సిన జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో మంచి మార్కులు వచ్చేలా సహాయ పడతామని, కచ్చితంగా ఎంపికయ్యేలా చూస్తామని సోషల్ మీ డియాలో ప్రచారం చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన ఈ ప్రకటనను నమ్మిన కొందరు యువకులు వీరిని సంప్రదించారు. అనంతరం ఈ ఏడుగురు ఉన్నత విద్యావంతులు పథకం ప్రకా రం ఒక్కో అభ్యర్థి నుంచి 20 వేల రూపాయలు వసూలు చేసేవారు. దీని తరువాత తమకు డబ్బులు ఇచ్చిన వారిని జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్ష కోసం దరఖాస్తు చేయించే వారు. దీని తరువాత దరఖాస్తు చేసిన అభ్యర్థులను నగర శివార్లలోని హస్తినాపురంలో గల తమ స్నేహితుడి ఇంట్లో పరీక్ష రాయించే వారు.

ఈ సందర్భంగా ఆన్‌లైన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం బయటకు రాగానే దీనిని అక్కడే వుండే సంతోష్, కిశోర్ అనే నిందితులు వాట్సాప్ ద్వారా ఈ ముఠాలో ఎక్కువ ప్రతిభ కలిగిన శ్రవణ్‌కు పంపుతారు. ఈ ప్రశ్నా పత్రంలోని ప్రశ్నలకు మండల శర్వణ్ కుమార్ తన వద్ద వుండే గైడ్ లేదా ఇతర పుస్తకాల నుంచి సమాధానాలు సేకరించి వా టిని వెంటనే పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు పంపేవాడు. దీంతో జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్ష రాసే అభ్యర్థులు ప్రతిభతో సంబంధం లేకుండా మంచి మార్కులు సాధించడంతో పాటు విదేశాల్లో గల పేరెన్నిక కలిగిన యూనివర్సిటీలలో సీట్లు సంపాదించేవారు. ఈ క్రమంలో అనేక మంది ప్రతిభలేని వారు విదేశాల్లో ఉన్నతస్థానాల్లో వున్న వర్సిటీలలో సీట్లు పొందారు. దీంతో ప్రతిభ కలిగిన అనేక మందికి సీట్లు రాకుండా పోయాయి. ఈ ముఠాకు ఆదిత్య అనే వ్యక్తి నాయకుడు కాగా ఇతనికి డిపూ్యటీగా వున్న గుణశేఖర్ కూడా సొంతంగా కార్యకలాపాలు నిర్వహించేవాడు. కాగా గుణశేఖర్ ఇదే తరహాలో ఆన్‌లైన్ పరీక్ష పాస్ అయి అమెరికాలోని ఓ ఉన్నత యూనివర్సిటీలో సీటు పొంది ఉన్నత చదువుల కోసం దొడ్డిదారిన అక్కడు వెళ్లాడు. ఇతగాడి ఫోన్ ఆదిత్య ముఠాలోని కిరణ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర వుంది. కాగా జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్ష కాపీయింగ్‌కు సంబంధించి పక్కా సమాచారం అందుకున్న సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు ఈ ముఠాపై నిఘా వుంచగా మండల శర్వణ్ కుమార్, మండల సాయి సంతోష్, కిశోర్, ఆర్కటాల కిరణ్ కుమార్‌లు పట్టుబడ్డారు. ముఠా నాయకుడు ఆదిత్య ఫరారీలో వుండగా అతని సహచరుడు గుణశేఖర్ అమెరికాకు వెళ్లాడు. పట్టుబడ్డ ముఠాపై సైబర్ క్రైంతో పాటు ఐటి చట్టం కింద కేసులు నమోదు చేశారు. పట్టుబడ్డ నిందితుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, సింకార్డులు, లాప్‌టాప్‌లు జప్తు చేశారు. నలుగురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో అమెరికాలో వున్న గుణశేఖర్‌ను భారత్‌కు రప్పించే ప్రయత్నాలు చే యసాగారు. పరారీలో వున్న ఆదిత్య కోసం గాలిస్తున్నారు. హైదరాబాద్‌లో జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో కాపీయింగ్ ముఠా పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి స్నేహ మెహ్రా, సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేలో 'సెట్'లు పూర్తి

ఎంసెట్, ఇసెట్, ఐసెట్‌ల షెడ్యూలు విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలు మే నెలలోనే పూర్తి చేయనున్నారు. ఎంసెట్ పరీక్షలతో ప్రారంభించి పీజీ ఈసెట్ పరీక్షలతో సెట్స్ పరీక్షలను ముగించడానికి రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. మే 7 నుంచి ఎంసెట్ పరీక్షలను ప్రారంభించనుంది. మే 7 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగపు పరీక్షలను నిర్వహిస్తారు. మే 12 నుంచి 14 వరకు ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను కొనసాగిస్తారు. రాష్ట్రంలో వివిధ సెట్స్ పరీక్షల నిర్వహణ కోసం మంగళవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితోపాటు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మే 7 నుంచి 14 వరకు ఎంసెట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎంసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహిస్తుంది. మే 18న ఎడ్ సెట్ పరీక్షను మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించనుంది. మే 20న ఈసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. మే 25న లాసెట్, పీజీలాసెట్ పరీక్షను సైతం ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. మే 26, 27 తేదిల్లో ఐ సెట్ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ ప్రకటించనుంది. మే 29 నుంచి జూన్ 1 వరకు పీజీ ఈసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహించనున్నట్టు మంత్రి ప్రకటించారు.

### ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీపై త్వరలో నిర్ణయం

ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఇవ్వడం అంశంపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. గతంలో ఇంటర్ మార్కులకు ఎంసెట్‌లో వెయిటేజీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కరోనా నేపథ్యంలో గత రెండేళ్లుగా ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఇవ్వలేదు. ఇప్పటికే చాలా ప్రవేశ పరీక్షల్లో వెయిటేజీ మార్కులను తొలగించిన నేపథ్యంలో ఈ ఏడాది నుంచి ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీని తొలగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఇవ్వడం వలన పెద్దగా ఉపయోగం ఉండటం లేదని అధికారులు చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయం అనంతరం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

జిఓ 317 ద్వారా ట్రాన్స్‌ఫర్ అయిన

## ఉపాధ్యాయుల బదలీలకు అవకాశం

12 నుంచి 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 317 జీవో మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుత బదలీల్లో అవకాశం కల్పించారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులు 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని ఉపాధ్యాయ బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సూచనల మేరకు అవకాశమివ్వనున్నట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో తన కార్యాలయంలో మంత్రి విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ప్రారంభమైన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. జీవో 317 కింద బదలీ అయిన ఉపాధ్యాయులు తాజాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 12 నుంచి 14వ తేది వరకు అవకాశం కల్పించినట్టు మంత్రి స్పష్టం చేశారు. ఉపాధ్యాయులందరికీ సమన్యాయం చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ఇప్పటికే వచ్చిన 59వేల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయబడిందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం 317 జీవోతో బదలీ పొంది వేరే జిల్లాలకు వెళ్లిన వారి బదలీ దరఖాస్తుల అనంతరం ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టును ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రకటించిన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో మార్పులు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన మార్పు చేయబడిన షెడ్యూల్‌ను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది.

### 16, 17 తేదీల్లో సీనియారిటీ లిస్టు ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో 317 జీవో ద్వారా బదలీ కాబడిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుత బదలీలు, పదోన్నతులకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో మార్పు చోటు చేసుకుంది. మారిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన మంగళవారం ప్రకటించారు. 12 నుంచి 14 వరకు 317 జీవో ద్వారా బదలీ అయిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 14, 15 తేదీలోన వారి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను పూర్తి చేయాలి. 16, 17 తేదిల్లో వారి సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 21, 22 తేదీలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 23న హెడ్మాస్టర్స్‌కు ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 24న హెడ్మాస్టర్స్ బదలీలు చేస్తారు. 25న హెడ్మాస్టర్స్ బదలీల అనంతరం ఖాళీలను ప్రకటిస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాస్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు



ప్రకటించడం.. స్కూల్ అసిస్టెంట్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లు కల్పిస్తారు. మార్చి 3న ఎడిట్ ఆప్షన్ కల్పించారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 6న స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీల వివరాలను ప్రకటిస్తారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 13న ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 4తో బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగియనుండగా.. మారిన షెడ్యూల్ ప్రకారం మార్చి 14తో బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగియనుంది.

## అమెరికాలో చదువుతూ విదేశాల్లో చదివే విద్యార్థులకు టోకరా

సిసిఎస్‌కు చిక్కిన ముగ్గురు కేటుగాళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఓ యువకుడు తనతో పాటు కెనడా, అమెరికాలో చదివే 12 మందిని టార్గెట్ చేసి వారిని నిండా ముంచిన ఓ కేటుగాడి ఉదంతమిది. ఈ గోల్‌మాల్‌లో అతగాడి తండ్రితో పాటు మరో వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని కి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన దేవరశెట్టి గౌతం అనే యు వకుడు కొంతకాలం క్రితం అమెరికాలో ఉన్నతవిద్య కోసం వెళ్లగా అక్కడ వుండే కొందరు సహచర విద్యార్థులు పరిచయం అయ్యారు. వీరిద్వారా కెనడాలోని ఇంకొందరు విద్యార్థులు పరిచయం అయ్యారు. దీని తరువాత గౌతం తనకు పరిచయం అయిన 12 మంది విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ప్రారంభించి వారి ఫీజును తన క్రెడిట్ కార్డు ద్వారా చెల్లిస్తానని, ఈ క్రమంలో పది శాతం డిస్కౌంట్ ఇస్తానని నమ్మించాడు. ఇతగాడి మాటలు నమ్మిన అనేక మంది విద్యార్థులు పెద్ద మొత్తంలో డబ్బులు ఇ చ్చారు. కాగా ఇలా వసూలైన డబ్బులను గౌతం తన తండ్రి వెంకటేశ్వర్లు సహాయంతో తన మిత్రుడు నితీష్‌కు ఇచ్చేవాడు. నితీష్ ఈ డబ్బులను దుబాయ్‌లో వుండే జి్ర బాన్‌కు ఇచ్చేవాడు. ఈ క్రమంలో ఎవరి కమీషన్ వారు తీసుకుని మిగతా సొమ్మును క్రిప్టో కరెన్సీగా మార్చి తమకు డబ్బులు ఇచ్చిన వారిని ముంచేవాడు. అయితే వీరి గోల్‌మాల్ బాగోతంలో కెనడా, అమెరికాలో చదువుతున్న 12 మంది విద్యార్థులు నిండా మునిగారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న సిసిఎస్ పోలీసులు గౌతంతో పాటు అ తని తండ్రి వెంకటేశ్వర్లు, నితీష్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. వీరి వద్ద నుంచి రెండు లక్షల 71 వేల రూపాయల నగదుతో పాటు చెక్ బుక్కులు, సెల్‌ఫోన్లు జప్తు చేశారు. సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ నేతృత్వంలోని పోలీసు బృందం వీరిని అరెస్టు చేసింది.

## మహిళాలోకానికి స్ఫూర్తిప్రదాత రమాబాయి అంబేద్కర్

పార్లమెంటు సభ్యుడు తిరుమావలవన్

ఆమె నిశ్శబ్ద విప్లవం : ప్రజా వాగ్గేయకారుడు గద్దర్

మాతా రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు



మాతా రమాబాయి అంబేద్కర్‌ను త్యాగానికి చిహ్నంగా అభివర్ణిస్తూ తమ సంఘీభావం ప్రకటిస్తున్న తిరుమావలవన్, గద్దర్, మహేశ్వర్‌రాజ్, మదన్‌బాబు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** తన భర్త బి.ఆర్.అంబేద్కర్‌కు చేదోడువాదోడుగా అన్నివిషయాల్లో ఎంతగానో పూర్తి సహాయసహకారాలు అందిస్తూ ఆయన ఆలోచనలు, భావాలను ఆచరిస్తూ యావత్ మహిళాలోకానికి స్ఫూర్తిప్రదాతగా నిలిచి మహిళామణి రమాబాయి అంబేద్కర్ అని పార్లమెంటు సభ్యుడు తిరుమావలవన్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును దేశ పార్లమెంటు నూతన భవనానికి ఆయన పేరుపెట్టడంలో ఎవ్వరికీ ఏవిధమైన, ఏమాత్రం అభ్యంతరాలు ఉండరాదని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఆర్గనైజేషన్స్, నూతన పార్లమెంటు భవన నామకరణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో చారిత్రాత్మక మాతా రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ముందుగా అతిథులు మాతా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజావాగ్గేయకారుడు గద్దర్ మాట్లాడుతూ మాతా రమాబాయి అంబేద్కర్ నిశ్శబ్ద విప్లవమన్నారు. దేశంలో మహిళలకు 50శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఆనాడే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ కోఆర్డినేటర్ కె.మహేశ్వర్‌రాజ్, కమిటీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మదన్‌బాబు, చంద్రప్రభ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాతా రమాబాయి అంబేద్కర్‌ను త్యాగానికి చిహ్నంగా అభివర్ణిస్తూ తమ సంఘీభావం ప్రకటించారు.

## ప్రపంచంలోనే అత్యంత తెలివైన విద్యార్థిగా భారత సంతతి బాలిక నటాషా

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** భారత సంతతికి చెందిన అమెరికా విద్యార్థిని నటాషా పెరియనాయగమ్(13) ప్రపంచంలోనే అత్యంత తెలివైన విద్యార్థుల జాబితాలో చోటు దక్కించుకుంది. అమెరికాలోని జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ టాలెంటెడ్ యూత్ (సిటివై) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో నటాషా అద్భుత ప్రతిభ కనబరిచింది. ప్రపంచ వ్యాప్తంగా 76 దేశాల నుంచి 15,300మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొనగా..27 శాతం మాత్రమే అర్హత సాధించారు. వారిలో నటాషా ప్రథమ స్థానంలో నిలిచింది.



ప్రపంచంలోని అత్యంత చురుకైన విద్యార్థులను ప్రతియేటా సిటివై నిర్వహించే పోటీ పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారు. న్యూజెర్సీలోని ఫ్లోరెన్స్ స్కూల్‌లో చదువుతున్న నటాషా 2021లో నిర్వహించిన పరీక్షల్లోనూ ప్రతిభ చాటింది. ఆ సమయంలో ఐదో గ్రేడ్ చదువుతున్న నటాషా ఎనిమిదో గ్రేడ్ స్థాయి ప్రతిభ చూపింది. 90 శాతం స్కోర్ సాధించింది. తాజాగా నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. నటాషా తల్లిదండ్రులు చెన్నైకి చెందినవారు. ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. నటాషాకు బొమ్మలు గీయడం, పుస్తకాలు చదవడం ఇష్టమని తెలిపింది.

